"మురళి సారము"

31-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీరు ఇప్పుడు పాత ప్రపంచము యొక్క గేట్ నుండి బయటకు వచ్చి శాంతిధామము మరియు సుఖధామములోకి వెళ్తున్నారు, తండ్రియే ముక్తి-జీవన్ముక్తుల మార్గాన్ని తెలియజేస్తారు"

**ప్రశ్న:-** వర్తమాన సమయములో అన్నింటికన్నా మంచి కర్మ ఏమిటి?

**జవాబు:-** అన్నింటికన్నా మంచి కర్మ ఏమిటంటే - మనసా, వాచ, కర్మణా అంధులకు చేతికర్రగా అవ్వడము. పిల్లలైన మీరు విచార సాగర మంథనము చేయాలి - ఎలాంటి పదాలను వ్రాసినట్లయితే మనుష్యులకు ఇంటికి (ముక్తికి) మరియు జీవన్ముక్తికి మార్గము లభిస్తుంది. ఇక్కడ శాంతి, సుఖము యొక్క ప్రపంచములోకి వెళ్ళే మార్గము తెలియజేయడం జరుగుతుంది అని మనుష్యులకు సహజముగా అర్థమవ్వాలి.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మనసా, వాచా, కర్మణా ఎప్పుడూ క్రోధము చేయకూడదు. ఈ మూడు కిటికీల పట్ల చాలా అటెన్షన్ పెట్టాలి. ఎక్కువగా మాట్లాడకూడదు. ఒకరికొకరు దుఃఖాన్ని ఇచ్చుకోకూడదు.
2. జ్ఞానము మరియు యోగములో ఆనందముగా నిమగ్నమై ఉంటూ అంతిమములోని దృశ్యాలను చూడాలి. తమ మరియు ఇతరుల నామ-రూపాలను మరచి, నేను ఆత్మను అనే స్మృతితో దేహ భానాన్ని సమాప్తము చేయాలి.

**వరదానము:- స్నేహ బాణాల ద్వారా స్నేహముతో మైమరపింపజేసే స్నేహము మరియు ప్రాప్తి సంపన్నమైన లవలీన ఆత్మా భవ**

ఏ విధంగా లౌకిక రీతిలో ఎవరైనా ఎవరి స్నేహములోనైనా లవలీనమైనట్లయితే వారి ముఖము ద్వారా, నయనాల ద్వారా, వాణి ద్వారా - వీరు లవలీనమై ఉన్నారు, ప్రేయసిగా ఉన్నారు అని అనుభవమవుతుంది. అదే విధంగా ఎప్పుడైతే స్టేజ్‌పైకి వెళ్తారో అప్పుడు ఎంతగా మీ లోపల తండ్రి స్నేహము ఇమర్జ్ అయి ఉంటుందో అంతగానే స్నేహ బాణాలు ఇతరులను కూడా స్నేహములో మైమరపింపజేస్తాయి. భాషణలో తర్వాత పాయింటు యొక్క లింకు గురించి ఆలోచించడము, పాయింట్లను రిపీట్ చేయడము - ఈ స్వరూపము ఉండకూడదు. స్నేహము మరియు ప్రాప్తి యొక్క సంపన్న స్వరూపము, లవలీన స్వరూపము ఉండాలి. అథారిటీగా అయి మాట్లాడటము ద్వారా దాని ప్రభావము పడుతుంది.

**స్లోగన్:- సంపూర్ణత ద్వారా సమాప్తి సమయాన్ని సమీపముగా తీసుకురండి.**

### <u>అవ్యక్త సూచనలు</u>

### సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి

'వీరు కూడా ఉన్నారు' అనైతే అందరూ అర్థము చేసుకోవడం మొదలుపెట్టారు, కానీ 'అది వీరే మరియు వీరు ఒక్కరే'. ఈ అలజడిని ఇప్పుడు నాగలితో దున్నండి. ఇప్పుడు ఇతరులు కూడా ఉన్నారు, వీరు కూడా ఉన్నారు అన్నంతవరకు చేరుకున్నారు, కానీ 'వీరు ఒక్కరే' అన్న ఈ బాణాన్ని ఇప్పుడు వేయండి. ధరణి అయితే తయారైంది మరియు తయారవుతూ ఉంటుంది. కానీ పునాది, నవీనత, బీజము అనేది కొత్త జ్ఞానము. నిస్వార్థ ప్రేమ ఉంది, ఆత్మిక ప్రేమ ఉంది అన్నదానినైతే అనుభవము చేస్తారు, కానీ ఇప్పుడు ప్రేమతోపాటుగా మీరు జ్ఞానము యొక్క అథారిటీ కల ఆత్మలు. సత్య జ్ఞానము యొక్క అథారిటీ ఉంది అన్నదానిని ప్రత్యక్షము చెయ్యండి, అప్పుడు ప్రత్యక్షత అవుతుంది.

**"మధురమైన పిల్లలూ - తండ్రి నాలెడ్జ్‌ఫుల్, వారిని జానీ జానన్‌హార్ (సర్వము తెలిసినవారు) అని అనడము, ఇది అయథార్థ మహిమ, తండ్రి మిమ్మల్ని పతితము నుండి పావనముగా తయారుచేసేందుకే వస్తారు"**

**ప్రశ్న:-** తండ్రితో పాటు అందరికంటే అధిక మహిమ ఇంకెవరికి ఉంది మరియు ఎలా?

**జవాబు:-** 1. తండ్రితో పాటు భారత్‌కు కూడా చాలా మహిమ ఉంది. భారత్‌యే అవినాశీ ఖండము. భారత్‌యే స్వర్గముగా అవుతుంది. తండ్రి భారతవాసులనే ధనవంతులుగా, సుఖవంతులుగా మరియు పవిత్రముగా తయారుచేసారు. 2. గీతకు కూడా అపారమైన మహిమ ఉంది, సర్వ శాస్త్రమయి శిరోమణి గీత. 3. చైతన్య జ్ఞానగంగలైన మీకు కూడా చాలా మహిమ ఉంది. మీరు డైరెక్ట్ జ్ఞానసాగరుడి నుండి వెలువడ్డారు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఉన్నత పదవిని పొందేందుకు శ్రీమతముపై నడుస్తూ మంచి మ్యానర్స్‌ను ధారణ చేయాలి.
2. సత్యమైన ప్రేయసులుగా అయి ఒక్క ప్రియుడినే స్మృతి చేయాలి. ఎంత వీలైతే అంత స్మృతి చేసే అభ్యాసాన్ని పెంచుతూ వెళ్ళాలి.

**వరదానము:- నిమిత్త భావపు స్మృతి ద్వారా మాయా గేట్‌ను మూసి వేసే డబుల్‌లైట్ భవ**

ఎవరైతే సదా స్వయాన్ని నిమిత్తముగా భావిస్తూ నడుచుకుంటారో వారికి డబుల్ లైట్ స్థితి యొక్క అనుభవము స్వతహాగానే కలుగుతుంది. చేసేవారు, చేయించువారు చేయిస్తున్నారు, నేను నిమిత్తుడను – ఈ స్మృతితోనే సఫలత లభిస్తుంది. నేను అన్న భావన వచ్చింది అంటే మాయ గేట్ తెరుచున్నట్లు, నిమిత్తము అని భావించినట్లయితే మాయ గేట్ మూసుకున్నట్లు. కావున నిమిత్తులుగా భావించడము ద్వారా మాయాజీతులుగా కూడా అవుతారు మరియు డబుల్ లైట్‌గా కూడా అవుతారు. దానితో పాటు సఫలత కూడా తప్పకుండా లభిస్తుంది. ఇదే స్మృతి మొదటి నంబరు తీసుకునేందుకు ఆధారమవుతుంది.

**స్లోగన్:- త్రికారదర్శులుగా అయి ప్రతి కర్మను చేసినట్లయితే సఫలత సహజముగా లభిస్తూ ఉంటుంది.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

శివశక్తి అంటే అర్థమే కంబైండ్. తండ్రి మరియు మీరు – ఇరువురినీ కలిపి శివశక్తి అని అంటారు. ఎవరైతే కంబైండ్‌గా ఉంటారో, వారిని ఎవరూ వేరు చెయ్యలేరు. ఇదే గుర్తు పెట్టుకోండి, మనము కంబైండ్‌గా ఉండేందుకు అధికారులుగా అయ్యాము. ఇంతకుముందు వెతికేవారము కానీ ఇప్పుడు తోడుగా ఉన్నాము – ఈ నషా సదా ఉండాలి.

"మురళి సారము"

02-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఈ పాత పతిత ప్రపంచముపై మీకు అనంతమైన వైరాగ్యము ఉండాలి ఎందుకంటే మీరు పావనముగా అవ్వాలి, మీ ఎక్కే కళతో మీ కారణముగా సర్వులకు మేలు జరుగుతుంది"**

**ప్రశ్న:-** ఆత్మ తనకు తానే శత్రువు, తనకు తానే మిత్రుడు, సత్యమైన మిత్రత ఏది?

**జవాబు:-** ఒక్క తండ్రి శ్రీమతముపై సదా నడుచుకుంటూ ఉండటము - ఇదే సత్యమైన మిత్రత. సత్యమైన మిత్రత అంటే, ఒక్క తండ్రిని స్మృతి చేస్తూ పావనముగా అవ్వడము మరియు తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవడము. ఈ మిత్రత చేసే యుక్తిని తండ్రియే తెలియజేస్తారు. సంగమయుగములో మాత్రమే ఆత్మ తనకు తాను మిత్రునిగా అవుతుంది.

**పాట:- నీవు నిద్రించి రాత్రిని పోగొట్టుకున్నావు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. గాయన యోగ్యులుగా లేక పూజకు యోగ్యులుగా అయ్యేందుకు పక్కా వైష్ణవులుగా అవ్వాలి. ఆహార-పానీయాల శుద్ధతతో పాటు పవిత్రముగా ఉండాలి. ఈ విలువైన జీవితములో సేవ చేసి అనేకుల జీవితాలను శ్రేష్ఠముగా చేయాలి.
2. తండ్రితో యోగాన్ని ఎలా జోడించాలంటే, దానితో ఆత్మ యొక్క లైట్ పెరుగుతూ వెళ్ళాలి. ఏ వికర్మలూ చేసి లైట్‌ను తగ్గించుకోకూడదు. మీకు మీరు మిత్రులుగా అవ్వాలి.

**వరదానము:- స్వస్థితి అనే సీటుపై స్థితులై పరిస్థితులపై విజయాన్ని ప్రాప్తి చేసుకునే మాస్టర్ రచయిత భవ**

ఏ పరిస్థితి అయినా సరే ప్రకృతి ద్వారా వస్తుంది, అందుకే పరిస్థితి అనేది రచన మరియు స్వస్థితి కలవారు రచయిత. మాస్టర్ రచయితలు లేక మాస్టర్ సర్వశక్తివంతులు ఎప్పుడూ ఓడిపోలేరు, అది అసంభవము. ఒకవేళ ఎవరైనా తమ సీటును వదిలితే ఓడిపోతారు. సీటును వదలడము అనగా శక్తిహీనముగా అవ్వడము. సీటు ఆధారముపై శక్తులు స్వతహాగా వస్తాయి. ఎవరైతే సీటు నుండి కిందకు దిగిపోతారో వారిపై మాయ ధూళి అంటుకుంటుంది. బాప్‌దాదాల ప్రియమైన పిల్లలు, మరజీవా జన్మధారులైన బ్రాహ్మణులు ఎప్పుడూ దేహాభిమానపు మట్టిలో ఆడుకోలేరు.

**స్లోగన్:- దృఢత్వము కఠినమైన సంస్కారాలను కూడా మైనము వలె కరిగించివేస్తుంది (సమాప్తము చేసేస్తుంది).**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

ఏ విధంగా జ్ఞాన స్వరూపులుగా అయ్యారో, అలా స్నేహ స్వరూపులుగా అవ్వండి, జ్ఞానము మరియు స్నేహము రెండూ కంబైండ్‌గా ఉండాలి, ఎందుకంటే జ్ఞానము బీజము, స్నేహము నీరు. ఒకవేళ బీజానికి నీరు లభించకపోతే అది ఫలము ఇవ్వదు. జ్ఞానముతోపాటు మనస్ఫూర్వకమైన స్నేహము ఉంటే ప్రాప్తి అనే ఫలము లభిస్తుంది.

03-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీ ఈ కొత్త వృక్షము చాలా మధురమైనది, ఈ మధురమైన వృక్షానికే పురుగులు పడతాయి, పురుగులను అంతము చేసే మందు మన్మనాభవ"**

**ప్రశ్న:-** పాస్ విత్ ఆనర్ (గౌరవప్రదముగా ఉత్తీర్ణులయ్యే) విద్యార్థుల గుర్తులు ఏమిటి?

**జవాబు:-** వారు కేవలం ఒక సబ్జెక్టుపైనే కాదు, అన్ని సబ్జెక్టులపైనా పూర్తిగా శ్రద్ధ పెడతారు. స్థూల సేవ సబ్జెక్టు కూడా చాలా మంచిది, దీని ద్వారా చాలా మందికి సుఖము లభిస్తుంది, ఈ సేవతో కూడా మార్కులు జమ అవుతాయి కానీ దానితో పాటు జ్ఞానము కూడా కావాలి, నడవడిక కూడా ఆ విధంగా ఉండాలి. దైవీ గుణాలపై పూర్తి అటెన్షన్ ఉండాలి. జ్ఞాన-యోగాలు పూర్తిగా ఉండాలి, అప్పుడు పాస్ విత్ ఆనర్ (గౌరవప్రదముగా ఉత్తీర్ణులు) అవ్వగలరు.

**పాట:- వారు మా నుండి వేరు కారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తమ ఉన్నతమైన భాగ్యాన్ని తయారుచేసుకునేందుకు పరస్పరము చాలా-చాలా క్షీరఖండము వలె, మధురముగా ఉండాలి, ఎప్పుడూ ఉప్పునీరులా అవ్వకూడదు. అన్ని సబ్జెక్టులపై పూర్తి అటెన్షన్ పెట్టాలి.
2. సద్గతి కొరకు తండ్రి నుండి ఏ శ్రేష్ఠ మతమైతే లభించిందో దానిపై నడుచుకోవాలి మరియు అందరికీ శ్రేష్ఠ మతమునే వినిపించాలి. స్వర్గములోకి వెళ్ళే దారిని చూపించాలి.

**వరదానము:- ప్రతి ఆత్మకు ధైర్యాన్ని, ఉల్లాసాన్ని అందించే దయార్ధ్ర హృదయ, విశ్వ కళ్యాణకారీ భవ**

ఎప్పుడూ కూడా బ్రాహ్మణ పరివారములోని ఏ బలహీన ఆత్మను - నీవు బలహీనముగా ఉన్నావు అని అనకండి. దయార్ద్ర హృదయులైన, విశ్వ కళ్యాణకారులైన పిల్లలైన మీ నోటి నుండి సదా ప్రతి ఆత్మ పట్ల శుభ వచనాలే వెలువడాలి, నిరుత్సాహపరిచే మాటలు కాదు. ఎవరు ఎంత బలహీనముగా ఉన్నా కానీ వారికి సూచనను ఇవ్వవలసి వచ్చినా లేక శిక్షణను ఇవ్వవలసి వచ్చినా, మొదట వారిని సమర్థులుగా చేసి ఆ తర్వాత శిక్షణను ఇవ్వండి. మొదట ధరణిపై ధైర్యము మరియు ఉత్సాహము అనే నాగలితో దున్నండి, ఆ తర్వాత బీజాలు వేయండి, అప్పుడు సహజముగా ప్రతి బీజము యొక్క ఫలము వెలువడుతుంది. దీని ద్వారా విశ్వకళ్యాణ సేవ తీవ్రతరమవుతుంది.

**స్లోగన్:- తండ్రి దీవెనలను తీసుకుంటూ సదా నిండుదనాన్ని అనుభవం చేయండి.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

సదా ప్రతి కర్మను చేస్తూ స్వయాన్ని కర్మయోగి ఆత్మగా అనుభవము చెయ్యండి. ఏ కర్మను చేస్తున్నా కూడా స్మృతిని మర్చిపోకూడదు. కర్మ మరియు యోగము - రెండూ కంబైండ్ అవ్వాలి. కలిసిపోయినవాటిని ఏ విధంగా వేరు చెయ్యలేమో అలా కర్మయోగిగా అవ్వండి.

"మురళి సారము"

04-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మీరు పురుషోత్తములుగా తయారయ్యేందుకు పురుషార్థము చేస్తున్నారు, దేవతలు పురుషోత్తములు ఎందుకంటే వారు పావనులు, మీరు పావనముగా అవుతూ ఉన్నారు"**

**ప్రశ్న:-** అనంతమైన తండ్రి తన పిల్లలైన మీకు శరణు ఎందుకు ఇచ్చారు?

**జవాబు:-** ఎందుకంటే మనమందరమూ చెత్త కుండీలో పడి ఉన్నాము. తండ్రి మనల్ని చెత్త కుండీ నుండి బయటకు తీసి పుష్పాలుగా తయారుచేస్తారు. ఆసురీ గుణాలు కలవారిని దైవీ గుణాలు కలవారిగా తయారుచేస్తారు. డ్రామానుసారముగా తండ్రి వచ్చి మనల్ని చెత్త నుండి బయటకు తీసి, దత్తత తీసుకుని తనవారిగా చేసుకున్నారు.

**పాట:- ఈ రోజు ఉదయముదయమే ఎవరు వచ్చారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. దేవతలుగా అయ్యేందుకు చాలా మంచి రాయల్ సంస్కారాలను ధారణ చేయాలి. భోజన-పానీయాలను చాలా శుద్ధముగా మరియు సాధారణముగా ఉంచుకోవాలి. ప్రలోభములోకి రాకూడదు. తమ కళ్యాణమును చేసుకునేందుకు దైవీ గుణాలను ధారణ చేయాలి.
2. మీపై మీరు అటెన్షన్ పెట్టుకుంటూ, అందరితో చాలా ప్రేమగా నడుచుకోవాలి. మీకంటే సీనియర్లు ఎవరైతే ఉన్నారో, వారి పట్ల తప్పకుండా గౌరవము ఉంచాలి. చాలా-చాలా మధురముగా అవ్వాలి. దేహాభిమానములోకి రాకూడదు.

**వరదానము:- గతించిపోయిన విషయాలను దయార్ద్ర హృదయులుగా అయి ఇముడ్చుకునే శుభ చింతక భవ**

ఒకవేళ ఎవరివైనా బలహీనతకు సంబంధించిన గతించిపోయిన విషయాలను ఎవరైనా వినిపిస్తే శుభ భావనతో పక్కకు తప్పుకోండి. వ్యర్థ చింతన లేక బలహీనతకు సంబంధించిన విషయాల చర్చ పరస్పరము జరగకూడదు. గతించిపోయిన విషయాలను దయార్ద్ర హృదయులుగా అయి ఇముడ్చుకోండి. ఇముడ్చుకుని శుభ భావనతో ఆ ఆత్మ పట్ల మనసా సేవ చేస్తూ ఉండండి. సంస్కారాలకు వశమై ఎవరైనా తప్పుగా మాట్లాడినా, చేసినా లేక విన్నా సరే, దానిని పరివర్తన చేయండి. ఒకరి నుండి రెండవవారి వరకు, రెండవవారి నుండి మూడవవారి వరకు వెళ్తూ వ్యర్థ విషయాల మాల తయారవ్వకూడదు. ఇటువంటి అటెన్షన్ పెట్టడము అనగా శుభచింతకులుగా అవ్వడము.

**స్లోగన్:- సంతుష్టమణులుగా అయినట్లయితే ప్రభు ప్రియులుగా, లోకప్రియులుగా మరియు స్వయం ప్రియులుగా అవుతారు.**

**అవ్యక్త సూచనలు**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

శరీరము మరియు ఆత్మ కంబైండ్‌గా ఉంటేనే జీవితము ఉంటుంది. ఒకవేళ ఆత్మ శరీరము నుండి వేరైపోతే జీవితము సమాప్తమైపోతుంది. అలాగే కర్మయోగీ జీవితము అనగా యోగము లేకుండా కర్మ ఉండకూడదు, కర్మ లేకుండా యోగము ఉండకూడదు. సదా కంబైండుగా ఉన్నట్లయితే సఫలత లభిస్తూ ఉంటుంది.

"మురళి సారము"

05-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు ఇప్పుడు నామ-రూపాల వ్యాధి నుండి స్వయాన్ని రక్షించుకోవాలి, తప్పుడు ఖాతాను తయారుచేసుకోకూడదు, ఒక్క తండ్రి స్మృతిలోనే ఉండాలి"**

**ప్రశ్న:-** భాగ్యవంతులైన పిల్లలు ఏ ముఖ్య పురుషార్థము ద్వారా తమ భాగ్యాన్ని తయారుచేసుకుంటారు?

**జవాబు:-** భాగ్యవంతులైన పిల్లలు అందరికీ సుఖాన్ని ఇచ్చే పురుషార్థము చేస్తారు. మనసా, వాచా, కర్మణా ఎవరికీ దుఃఖము ఇవ్వరు. శీతలముగా ఉంటూ నడుచుకున్నట్లయితే భాగ్యము తయారవుతూ ఉంటుంది. ఇది మీ విద్యార్థి జీవితము, మీరు ఇప్పుడు గుటకలు మింగకూడదు, అపారమైన సంతోషములో ఉండాలి.

**పాట:- నీవే తల్లివి, తండ్రివి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. నిర్బంధనులుగా అయ్యేందుకు జ్ఞానము యొక్క నషా ఉండాలి. దేహాభిమానపు నడవడిక ఉండకూడదు. పరస్పరము ఉప్పు నీరులా అయ్యే సంస్కారాలు ఉండకూడదు. దేహధారుల పట్ల ప్రేమ ఉన్నట్లయితే బంధనముక్తులుగా అవ్వలేరు.
2. కర్మయోగులుగా అయి ఉండాలి, తప్పకుండా స్మృతిలో కూర్చోవాలి. ఆత్మాభిమానిగా అయి చాలా మధురముగా మరియు శీతలముగా అయ్యే పురుషార్థము చేయాలి. సేవలో ఎముకలను సైతం ఇవ్వాలి.

**వరదానము:- శ్రీమతము ద్వారా మన్మతము మరియు జనమతము యొక్క కల్తీని సమాప్తము చేసే సత్యమైన స్వకళ్యాణి భవ**

తండ్రి పిల్లలకు అన్ని ఖజానాలను స్వకళ్యాణము మరియు విశ్వకళ్యాణము కొరకు ఇచ్చారు కానీ వాటిని వ్యర్థము వైపుకు ఉపయోగించడము, అకళ్యాణ కార్యములో ఉపయోగించడము, శ్రీమతములో మన్మతము మరియు జనమతము యొక్క కల్తీని కలపడము, ఇది అప్పగించిన సంపదలో మోసము చేయడము వంటిది. ఇప్పుడు ఈ మోసాన్ని మరియు కల్తీని సమాప్తము చేసి ఆత్మికతను మరియు దయను ధారణ చేయండి. స్వయం పట్ల మరియు సర్వుల పట్ల దయ చూపించి స్వకళ్యాణిగా అవ్వండి. స్వయాన్ని చూడండి, తండ్రిని చూడండి, ఇతరులను చూడకండి.

**స్లోగన్:- ఎవరైతే ఎక్కడా ఆకర్షితులవ్వరో వారే సదా హర్షితులుగా ఉండగలరు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

"తండ్రి మరియు నేను" – కంబైండుగా ఉన్నాము, చేయించేవారు బాబా మరియు చేయడానికి నిమిత్తము ఆత్మనైన నేను – దీనినే ఆలోచనా రహితము అని అంటారు అనగా ఒక్కరి స్మృతి. శుభచింతనలో ఉండేవారికి ఎప్పుడూ చింత ఉండదు. ఏ విధంగా తండ్రి మరియు మీరు కంబైండుగా ఉన్నారో, శరీరము మరియు ఆత్మ కంబైండుగా ఉన్నాయో, మీ భవిష్య విష్ణు స్వరూపము కంబైండుగా ఉందో, అలా స్వ–సేవ మరియు సర్వుల సేవ కంబైండుగా ఉండాలి, అప్పుడు శ్రమ తక్కువ ఫలితము ఎక్కువ లభిస్తుంది.

"మురళి సారము"

06-04-25 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-15-12-2004 మధువనం

**"బాప్‌దాదా యొక్క విశేష ఆశ - పిల్లలు ప్రతి ఒక్కరూ ఆశీర్వాదాలను ఇవ్వాలి మరియు ఆశీర్వాదాలను తీసుకోవాలి"**

❖ ఈ రోజు బాప్‌దాదా తమ నలువైపులా ఉన్న నిశ్చింత చక్రవర్తుల సభను చూస్తున్నారు. నిశ్చింత చక్రవర్తుల లక్షణము - సదా స్వయము కూడా సంతుష్టముగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టము చేస్తారు. నిశ్చింతులుగా అయ్యే విధి - నాది అన్నదానిని నీదిలోకి పరివర్తన చెయ్యండి. అమృతవేళ నిద్ర లేచినప్పుడు చెక్ చేసుకోండి - విశేషముగా వర్తమాన సమయములో సబ్ కాన్షస్‌లో అయినా కూడా ఎటువంటి భారమూ లేదు కదా.

❖ అన్నింటికంటే పెద్ద ఖజానా - శ్రేష్ఠ సంకల్పాల ఖజానా. సంకల్పాల ఖజానాను వ్యర్థముగా పోగొట్టటము అనగా తమ ప్రాప్తులను పోగొట్టుకోవటము. అలాగే సమయములో ఒక్క క్షణమునైనా వ్యర్థముగా పోగొట్టుకుంటే, సఫలము చేసుకోకపోతే చాలా పోగొట్టుకున్నట్లు. అలాగే దానితో పాటు జ్ఞాన ఖజానా, గుణాల ఖజానా, శక్తుల ఖజానా మరియు ప్రతి ఆత్మ ద్వారా మరియు పరమాత్మ ద్వారా లభించే ఆశీర్వాదాల ఖజానా. పురుషార్థములో అన్నింటికంటే సహజము ఏమిటంటే - "ఆశీర్వాదాలను ఇవ్వండి మరియు ఆశీర్వాదాలను తీసుకోండి." సుఖాన్ని ఇవ్వండి మరియు సుఖాన్ని తీసుకోండి, దుఃఖాన్ని ఇవ్వకండి, దుఃఖాన్ని తీసుకోకండి.

❖ మీ మనసులో దృఢ సంకల్పము చెయ్యండి, ఇప్పుడు కూడా ఎవరి శాపనార్థాలైనా మనసులో ఉన్నట్లయితే వాటిని తొలగించివేయండి మరియు రేపటి నుండి ఆశీర్వాదాన్ని ఇస్తారు, ఆశీర్వాదాన్ని తీసుకుంటారు.

**వరదానము:- సర్వ శక్తులను ఆర్డర్ అనుసారముగా తమ సహయోగిగా చేసుకునే ప్రకృతిజీత భవ**

అన్నింటికంటే పెద్ద దాసి ప్రకృతి. ఏ పిల్లలైతే ప్రకృతిజీతులుగా అయ్యే వరదానాన్ని ప్రాప్తి చేసుకుంటారో, వారి ఆజ్ఞానుసారముగా సర్వ శక్తులు మరియు ప్రకృతి రూపీ దాసీ కార్యము చేస్తాయి అనగా సమయానికి సహయోగాన్ని అందిస్తాయి. కానీ ఒకవేళ ప్రకృతిజీతులుగా అయ్యేందుకు బదులుగా నిర్లక్ష్యపు నిద్రలో లేక అల్పకాలికమైన ప్రాప్తి యొక్క నషాలో లేక వ్యర్థ సంకల్పాల నాట్యములో నిమగ్నమై తమ సమయాన్ని పోగొట్టుకున్నట్లయితే శక్తులు ఆజ్ఞానుసారంగా కార్యము చేయలేవు, అందుకే చెక్ చేసుకోండి - మొదట ముఖ్యమైన సంకల్ప శక్తి, నిర్ణయ శక్తి మరియు సంస్కార శక్తి, మూడూ ఆర్డర్ లో ఉన్నాయా?

**స్లోగన్:- బాప్‌దాదా యొక్క గుణగానము చేస్తూ ఉన్నట్లయితే స్వయం కూడా గుణమూర్తులుగా అవుతారు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**కంబైండ్ రూపము యొక్క స్మృతి ద్వారా సదా విజయులుగా అవ్వండి**

కంబైండ్ సేవ లేకుండా సఫలత లభించడము అసంభవము. వెళ్ళేది సేవ చెయ్యటానికి, కానీ తిరిగి వచ్చినప్పుడు మాయ వచ్చింది, మూడ్ ఆఫ్ అయ్యింది, డిస్టర్బ్ అయ్యాము అని అనటము కాదు. అందుకే అండర్‌లైన్ చేయండి - సేవలో సఫలతకు మరియు సేవలో వృద్ధికి సాధనము స్వసేవ మరియు సర్వుల కంబైండ్ సేవ.